క్లుప్తంగా

కాలుష్య నివారణకు సహకరించాలి



పిట్లం(జుక్కల్): అందరూ మట్టి పాత్రలు వాడుతూ, ప్లాస్టిక్ వస్తువులు వాడకుండ కాలుష్య నివారణకు సహకారించాలని శాలివాహన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరి యాదగిరి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సర్పంచ్ జోన్న విజయరెడ్డి నివాసానికి శనివారం ఆయన వెళ్లి మట్టితో తయారు చేసిన పలు రకాల పాత్రలను అందజేసి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంఘం మండల అధ్యక్షుడు కుమ్మరి రమేష్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సాగౌడ్, శశీధర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ నారాయణరెడ్డి హఠాన్మరణం



భిక్కనూరు: తెలంగాణ తొలి, మలి ఉద్యమకారుడు మండలకేంద్రానికి చెందిన బెంగారపు నారాయణరెడ్డి (68) శనివారం వేకువజామున హఠాన్మరణం చెందాడు. తెలంగాణ అంటే ప్రాణం ఇచ్చె నారాయణరెడ్డిని తెలంగాణ నారాయణరెడ్డిగా ప్రజలు పిలుస్తారు. ఆయన మృతి సమాచారం తెలియడంతో మండలంలోని తెలంగాణ వాదులుచ ప్రజాప్రతినిదులు ఆయన ఇంటికి వచ్చి నివాళ్లు అర్పించారు. అంత్యక్రియల్లో ప్రజలు పాల్గొని, కన్నీటి వీడ్కోలు పలికారు.

మండలంలో విషాదచాయలు..

భిక్కనూరు మండలంలో గడిచిన 12 గంటల్లో ఐదుగురు మృతి చెందడంతో శనివారం విషాదచాయలు అలుముకున్నాయి. మృతుల్లో దాత్రిక రామకృష్ణ ఆత్మహత్య చేసుకోగా, రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన పుట్టకోక్కుల ప్రశాంత్ గుండెపోటుతో మృతి చెందాడు.అలాగే తెలంగాణ నారాయణరెడ్డి, గుండో వినోద, గంధం చంద్రయ్యలు యాదృచ్ఛికంగా మృతి చెందారు. ఒకే రోజు ఐదుగురి అంత్యక్రియలు పండుగ రోజుల్లో జరుగడంతో విషాదచాయలు అలుముకున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు మండల కేంద్రంలో మృతుల అంతిమయాత్రలు జరిగాయి.

గుండెపోటుతో మాజీ ఎంపీపీ మృతి



మద్నూర్(జుక్కల్): మండల మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భీమ్‌రావ్ పాటిల్(70) శుక్రవారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. డోంగ్లీ మండలంలోని లింబుర్ గ్రామానికి చెందిన భీమ్‌రావ్ పాటిల్ కాంగ్రెస్ పార్టీలో తనదైన ముద్ర వేసుకున్నారు. శనివారం సాయంత్రం లింబుర్‌లో నిర్వహించిన ఆయన అంత్యక్రియ లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. జుక్కల్ మాజీ ఎమ్మెల్యే గంగారం, నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

నిధుల మంజూరుపై హర్షం

మాచారెడ్డి: మండలంలోని పదకొండు గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.2 కోట్ల20 లక్షలు మంజూరు కావడంతో శనివారం బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు బాల్‌చంద్రం హర్షం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కొనసాగుతున్న చెరుకు క్రషింగ్

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని అడ్లూర్‌ఎల్లారెడ్డి గాయత్రి షుగర్స్ ఫ్యాక్టరీలో చెరుకు క్రషింగ్ ముమ్మరంగా కొనసాగుతుంది. శుక్రవారం నాటికి 2లక్షల 22వేల 428 టన్నుల క్రషింగ్ జరిగినట్లు ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. పర్మిట్ల ఆధారంగా చెరుకును గానుగకు తరలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. క్రషింగ్ పూర్తయ్యే వరకు రైతులు సహకరించాలని కోరారు.

స్పీకర్ పోచారంను కలిసిన ఉపాధ్యాయులు



బాన్సువాడ టౌన్: బాన్సువాడలో శనివారం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈనెల 21న నిర్వహించనున్న సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలకు స్పీకర్‌ను ఆహ్వానించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యాల సంతోష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా భోగి సంబరాలు



ఎల్లారెడ్డిలో భోగి మంటలు



రాజంపేటలో ఇళ్ల ముందు ముగ్గులు వేస్తున్న యువతులు, మహిళలు



మాగి గాయత్రి చక్కెర కర్మాగారం వద్ద..

సాక్షి నెట్‌వర్క్, కామారెడ్డి: జిల్లావ్యాప్తంగా శనివారం భోగి పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండలకేంద్రాలు, గ్రామాల్లో ఉదయం భోగి మంటలు వేసి, వేడుకలు ప్రారంభించారు. యువతులు, మహిళలు ఇంటి వాకిట్లలో కల్లాపి చల్లి, వివిధ రకాల రంగులతో ముగ్గులు వేసి, గొబ్బెమ్మలను ఏర్పాటు చేశారు. నేరెడి పండ్లు, జీడి పండ్లు, భోగి పండ్లు తదితర వాటిని దేవతలకు సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు బొమ్మరిల్లు కట్టుకుని గురుగుల్లో పాలు పొంగించి, పరమన్నం వండి స్నేహితులతో కలిసి భోజనాలు చేశారు. యువకులు, చిన్నారులు ఉత్సాహంగా గాలిపటాలను ఎగురవేశారు.



దేవునిపల్లిలో ముగ్గులు వేస్తున్న చిన్నారులు



బాన్సువాడ మండలంలో..



పెద్దకొడప్‌గల్ గ్రామంలో..







అడ్లూర్‌లో చిన్నారుల బొమ్మరిల్లు.. దోమకొండలో ముగ్గులు వేస్తున్న యువతులు.. అడ్లూర్‌లో..



దోమకొండలోని పాఠశాల గ్రౌండ్‌లో పతంగులు ఎగురవేస్తున్న చిన్నారులు

పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

రామారెడ్డి(ఎల్లారెడ్డి): సంక్రాంతి పండుగను ప్రజలు జాగ్రత్తలు పాటించి,ప్రశాంతంగా జరుపుకోవాలని రామారెడ్డి ఎస్సై అనిల్ కోరారు. రామారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పిల్లలు గాలిపటాలు ఎగురేసేటప్పుడు తల్లిదండ్రులు పక్కనే ఉండాలని, దాబాల మీద గాలిపటాలు ఎగరేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కరెంటు వైర్లు ఉన్నచోట గాలిపటాలు ఎగురవేయవద్దని ట్రాన్స్‌కో ఏఈ లక్ష్మీనర్సయ్య సూచించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలంలోని తాండూర్ త్రిలింగేశ్వరాలయానికి సంబంధించిన క్యాలెండర్లను శనివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆలయమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఆలయకమిటీ చైర్మన్ దత్తు, జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నారాయణ, వెంకంపల్లి, మాసాన్‌పల్లి గ్రామాల సర్పంచ్‌లు శుభాకర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కుళ్లిన మాంసాన్ని విక్రయించొద్దు

మాచారెడ్డి: పండుగ పూట కుళ్లిన మాంసాన్ని విక్రయించొద్దని, ప్రజల ఆరోగ్యాన్ని పాడుచేయ వద్దని వినియోగదారుల సంఘం మండల ప్రతినిధులు కోరారు. మండలంలోని గజ్యానాయక్‌తండా చౌరస్తాలో కుళ్లిన మాంసం విక్రయిస్తున్నారని ఆరోపిస్తూ సంఘం ప్రతినిధులు శనివారం ఆందోళన చేశారు. సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కిషన్, ప్రభాకర్‌లు మాట్లాడుతూ... మూడు రోజుల క్రితం కోసిన మాంసాన్ని చౌరస్తాలో విక్రయిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. దీంతో కుళ్లిన మాంసాన్ని వదిలి విక్రయదారుడు పరారయ్యాడని పేర్కొన్నారు. ఈమేరకు మాంసం విక్రయదారుడిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.



మాచారెడ్డిలో ఆందోళన చేస్తున్న వినియోగదారుల సంఘం ప్రతినిధులు

నిందితులను అరెస్టు చేయాలి

కామారెడ్డి టౌన్: నిజామాబాద్ జిల్లా కోటగిరిలో పాఠశాల ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూంపల్లి రవితేజ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి విఠల్, జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల బుల్లెట్, మనోజ్ తదితరులున్నారు.

జాతీయజెండా ముద్ర ఉన్న గాలిపటాలను ఎగురవేయొద్దు

భిక్కనూరు: జాతీయపతాకం ముద్ర ఉన్న గాలిపటాలను ఎగురవేయవద్దని ఏబీవీపీ రాష్ట్రకార్యవర్గసభ్యుడు గంధం సంజయ్ అన్నారు. భిక్కనూరులో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జాతీయపతాకం పోలిఉన్న పతంగులను. జాతీయ పతాకం రంగులతో ఉన్న పతంగులను విక్రయించడాన్ని నేరంగా పరిగణించాలని డిమాండ్ చేశారు. చైనా మాంజాను నిషేధించిన మాదిరిగానే, జాతీయ జెండాను పోలి ఉన్న పతంగులను ఎగురవేయడాన్ని కూడా నిషేదించాలన్నారు. మండల కన్వీనర్ సమీర్‌ఖాన్, జూనియర్ కళాశాల అధ్యక్షుడు అజయ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకులు

క్రీడా మైదానం పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ నీరజారెడ్డి

బాన్సువాడ మండలంలోని బోర్లం గ్రామంలో కొనసాగుతున్న క్రీడామైదానం పనులను శనివారం ఎంపీపీ నీరజా వెంకట్రాంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ నర్సింలు పరిశీలించారు. సోమవారం క్రీడా ప్రాంగణం ప్రారంభించడానికి స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి రానుండటంతో పనులను వేగంగా పూర్తిచేయిస్తున్నట్లు వారు తెలిపారు. నాయకులు మంద శ్రీనివాస్, రాజేశ్వర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయానికి విరాళం



విరాళం అందజేస్తున్న కౌన్సిలర్ శ్రీనివాస్

కామారెడ్డి రూరల్: లింగాపూర్ గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయానికి 11వ వార్డు కౌన్సిలర్ కాసర్ల శ్రీనివాస్ శనివారం రూ.11వేలు విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు కొమిరెడ్డి పెద్ద నారాయణ, యాదవరెడ్డి, అర్చకుడు రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

నస్రుల్లాబాద్(బాన్సువాడ): మండల కేంద్రంలో శనివారం పోలీసులు వాహనాలను తనిఖీ నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, వాహనాల ధ్రువ పత్రాలు వెంట ఉంచుకోవాలని పోలీసులు సూచించారు. డ్రంకన్‌డ్రైవ్ నిర్వహించారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులకు జరిమానాలు విధించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ టోర్నీ ప్రారంభం

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఆర్మీ జవాన్ జౌడి రవిందర్‌రెడ్డి జ్ఞాపకార్థం నిర్వాహకులు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. తాడ్వాయికి చెందిన 8 జట్లు టోర్నీలో పాల్గొన్నాయి. ఆదివారం ఫైనల్ మ్యాచ్ ఉంటుందని నిర్వాహకులు మహెందర్‌రెడ్డి తెలిపారు.

'రోడ్డు భద్రత'పై అవగాహన

పిట్లం(జుక్కల్): మండలకేంద్రం సమీపంలోని జాతీయ రహదారిపై శనివారం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా హైవే అధికారులు రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రమాదాలు తగ్గిపోతాయని పేర్కొన్నారు. ఆర్ఈ బలరాం, సేఫ్టీ మేనేజర్ బాజిరెడ్డి, నవీన్, సౌరవ్ ప్రతాప్, సీఆర్వో అనిల్‌రెడ్డి, ఎన్‌హెచ్ఏఐ సభ్యులు పాల్గొన్నారు.



రోడ్ సేఫ్టీపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

చరిత్ర పరిశోధకుడు సాయారెడ్డికి సంతాపం



సాయిరెడ్డి (ఫైల్)

కామారెడ్డి అర్బన్: ఉమ్మడి నిజామాబాద్ జిల్లా చరిత్ర పరిశోధకులు, విశ్రాంత అధ్యాపకుడు సిద్ధ సాయారెడ్డి మృతికి శనివారం తెలంగాణ రచయితల వేదిక (తెరవే) కామారెడ్డి జిల్లా శాఖ సంతాపం వ్యక్తం చేసింది. సాయారెడ్డి సాహితీసేవలను గుర్తు చేస్తు తెరవే జిల్లా అధ్యక్షుడు సిరిసిల్లా గఫుర్ శిక్షక్, ప్రధాన కార్యదర్శి అల్లి మోహన్‌రాజ్‌లు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు.

నియామకం



కామారెడ్డి అర్బన్: కామారెడ్డి వాసవీ క్లబ్ అధ్యక్షుడిగా డాక్టర్ బాలు నియమితులయ్యారు. బాలుకు శనివారం వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు యాద నాగేశ్వర్‌రావు నియమాక ప్రతాన్ని అందజేశారు. క్లబ్ ప్రధాన కార్యదర్శి శివకుమార్, కోశాధికారి ఆకుల శివకృష్ణ, రీజినల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేష్‌గుప్తా, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్ ఉన్నారు.

ఆధ్యాత్మికం..

■ శ్రీవారికి స్పీకర్ పూజలు



శ్రీవారికి ప్రసాదాలు తీసుకువస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి దంపతులు

బాన్సువాడ టౌన్: బీర్కూర్ మండలం తిమ్మాపూర్ కొండపై గల శ్రీవేంకటేశ్వర ఆలయంలో శనివారం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి నూతన వస్త్రాలు, ప్రసాదాలను సమర్పించారు. వేదపండితులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్పీకర్ వెంట ఆయన సతీమణి పుష్పమ్మ తదితరులు ఉన్నారు.

■ వైభవంగా గోదాదేవి కల్యాణోత్సవం



చుక్కాపూర్‌లో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

దోమకొండ: మండలకేంద్రంలోని లక్ష్మినారాయణ స్వామి ఆలయంలో శనివారం గోదాదేవి రంగనాయకుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్ లక్ష్మినర్సింహస్వామి ఆలయంలో గోదా రంగనాయకుల కల్యాణోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఓడిబియ్యం, మంగళహారతులు ఇచ్చి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.

కామారెడ్డి అర్బన్: పట్టణంలోని పెద్ద బజార్‌లోగల వేణుగోపాలస్వామి ఆలయంలో గోదారంగనాథుల స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై ఉత్సవంలో పాల్గొన్నారు.



దోమకొండలో..



కామారెడ్డి పట్టణంలో..

■ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు



మద్నూర్(జుక్కల్): మండలంలోని సలాబత్‌పూర్‌లో గల హనుమాన్ ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుడు అరవింద్ మహరాజ్ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

■ అయ్యప్ప ఆలయంలో పడిపూజ

ఎల్లారెడ్డి: పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో శనివారం పడిపూజ నిర్వహించారు.ఈసందర్భంగా స్వామివారి విగ్రహానికి పంచామృతాభిషేకం చేశారు. అనంతరం మకరజ్యోతి కార్యక్రమంలో భాగంగా పడిపూజ నిర్వహించారు.

■ శ్రీవారి ఆలయంలో..



బాన్సువాడ రూరల్: మండలంలోని బోర్లం గ్రామంలో గల వెంకటేశ్వర ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంచిపెట్టారు.

■ శివస్వాములకు భిక్ష

కామారెడ్డి రూరల్: దేవునిపల్లి శివాలయంలో శనివారం శివస్వాములకు శివభక్త కమిటీ ఆధ్వర్యంలో భిక్షను ఏర్పాటు చేశారు. అలాగే ఆలయంలో అర్చకులు శశికాంత్‌శర్మ, శ్రీనివాస్‌రావుల ఆధ్వర్యంలో స్వామివారికి అర్చనలు, అభిషేకాలు చేశారు. అనంతరం మహాయజ్ఞం నిర్వహించారు.

మార్కెట్‌లో సంక్రాంతి సందడి

కామారెడ్డి టౌన్/ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): జిల్లా కేంద్రంతో పాటు మండలాలు, గ్రామాల్లో సంక్రాంతి పండుగ సంబురాలు ప్రారంభమైయ్యాయి. అలాగే మార్కెట్లలో పండుగ సామగ్రి కొనుగోళ్లతో సందడి నెలకొంది. జిల్లా కేంద్రంలో ప్రధాన రోడ్డు సుబాష్‌రోడ్, తిలక్‌రోడ్‌లలో రంగులు, గాలిపటాలు, నోముల సామగ్రి ప్రత్యేక దుకాణాలు వెలిసాయి. రంగుల ముగ్గులను వేసేందుకు మహిళలు రంగులను కొనుగోలు చేయగా, చిన్నారులు, యువకులు గాలిపటాలను కొనుగోలు చేశారు.

ఎల్లారెడ్డిలో గాలిపటాలను కొనుగోలు చేస్తున్న ప్రజలు





కామారెడ్డిలో రంగులను కొనుగోలు చేస్తున్న మహిళలు..



ఎల్లారెడ్డి పట్టణంలో..



కామారెడ్డిలో కుండలను కొనుగోలు చేస్తున్న మహిళ ←